| మినుములు | | | ,, | 8-12-0 |
| | | ,, | ,, | 16-8-0 |
| మినప పప్పు | | | ,, | 7-4-0 |
| | | ,, | ,, | 11-0-0 |
| అలచలు | | | ,, | 7-12-0 |
| | | ,, | ,, | 10-12-0 |
| జొన్నలు | | | ,, | 9-12-0 |
| ,, | | ,, | ,, | 11-6-0 |
| కిసెనగలు | | | ,, | 10-6-0 |
| సెనగలు | | | ,, | 13-8-0 |
| సెనగపప్పు | | | ,, | 12-0-0 |
| ఉప్పు | | | ,, | 4-0-0 |
| కివ్వడు | | | ,, | 8-0-0 |
| వత్తిగింజలు | | | ,, | 11-4-0 |
| ఆలచందలు | | | ,, | 7-8-0 |
| అనుములు | | | ,, | 9-0-0 |
| బటానీలు | మొ॥ | | ,, | 17-4-0 |
| బెల్లము | | | ,, | 15-0-0 |
| | | ,, | ,, | 20-0-0 |
| ఎఱ్ఱచక్కెర | | | ,, | 21-0-0 |
| తెల్లచక్కెర | | | ,, | 13-0-0 |
| | | ,, | ,, | 13-4-0 |
| ఖ్రదాను చక్కెర | దొడ్డది | | ,, | 16-0-0 |
| వేరుసెనగగింజలు చిన్నవి | | | ,, | 17-4-0 |
| పసుపు | | | ,, | 33-0-0 |
| మిరపకాయలు | మొదలు | | ,, | 11-0-0 |
| | వరకు | | ,, | 10-8-0 |
| చింతపండు | మొ॥ | | ,, | 1-12-0 |
| క్రొత్తది | వరకు | | ,, | 1-4-0 |
| మెంతులు మంచివి ౧౬ సేరకు | | | | 3-12-0 |
| అల్లం | ౧౨ సేరకు మొదలు | | | 1-4-0 |
| వేరుసెనగనూనె | ౧౨ ,, | | | 5-0-0 |
| నెయ్యి | ౪౦ ,, | | | 3-12-0 |
| తెల్లగడ్డలు | ౧౨ ,, మొ॥ | | | 1-2-0 |
| ఎఱ్ఱగడ్డలు | పల్లాంకి మొ॥ | | | 1-4-0 |

గోలకొండ పత్రిక

[illegible]భావనామ సం॥ ఫాల్గుణ శు॥ ౧౦

గురువారము

## నేటివిద్యలో ఒకముఖ్యలోపము

ఉస్మానియా విశ్వవిద్యాలయము యొక్క బహుమతి ప్రదానోత్సవ సందర్భమున అధ్యక్షత వహించిమహారాజాసర్‌కిషన్‌ప్రసాద్‌బహాదర్‌గారు ఉపన్యసించుచువిద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసిపనిచేయుచు మూర్తిమత్త్వము(Personality)ను,గొప్పవర్తనమును, గుణమును, శీలమును, పెంపొందించుకొనుటకు పాటుపడుట ముఖ్యమని సూచించిరి ఇది విశ్వవిద్యాలయవిద్యలో యెంత అవసరమని మహారాజా బహాదర్‌గారు తలచుచున్నారో ప్రారంభ, మాధ్యమిక, ఉన్నత విద్యాశాలలలోను అంతముఖ్యమే. బాలురు విద్య చాలించుకొనునప్పటికి మంచి తేజస్సును, గొప్ప గుణమును,సంపాదించునట్లు యేర్పాటులుండవో నేటి విద్యాసమస్యలలో అనేకములు సులభముగా పరిష్కృతములగును. మహారాజా బహాదరుగారు చెప్పిన[illegible] ముఖ్యముగా ఆత్మకు సంబంధించినవి. [illegible]లో ఇప్పటి విద్యావిధానమందు ఆలోచనాశక్తికే యివ్వబడు ప్రాధాన్యము [illegible] వసరములకు యివ్వబడుట లేదు.

మహారాజా బహాదరుగారు చెప్పిన [illegible] పెద్దలకు [illegible]విధేయులై, దొంగతనము చేయకుండుట అనిమాత్రమే అర్థము చేసికొనరాదు. ఇప్పుడు [illegible]లో పిల్లలకు గుణము నేర్పించుట యనగా పెద్దవారలు చెప్పినమాట వినుఅలవాటు గలుగ[illegible] [illegible]కేవలముగా [illegible]గుచున్నవి. [illegible] దేశీయావసరములకు అత్యావశ్యక[illegible]ములు—మన ప్రాచీన విద్యావిధా[illegible] ఎక్కువ ప్రాముఖ్యమీయబడుచుండె[illegible] యీకాలములో ఉపేక్షించబ[illegible] ఆత్మవిశ్వాసము, ధైర్యము, సత్యపాల[illegible] సంకోచములకు గాని [illegible] కుండుట, న్యాయము నెరిగి నపుడు [illegible] భీతిలేకుండ యత్నించుట—[illegible] యీజీవితములో యెంతో [illegible]. కాని వీటిని విద్యార్థులలో పోషించు[illegible] శ్రద్ధవహించబడుటలేదు. ఎంతదూర[illegible] ఆసంవత్సరాంత పరీక్షలో వి[illegible] మార్కులతో యెట్లో ఒకట్లు [illegible] ప్రధానముగ నెంచబడుచున్నది. విద్యార్థి నిర్ణీతమయిన అవధికి యెంత దూరములో [illegible] కనుగొనుటకు సాధనమా[illegible] పరీక్షలు, అవియే పరమావధులైనవి విద్య దేశమునకును జాతికిని సంపూర్ణమైన ప్రయోజనమొసగవలెనని, యీ పరిస్థితి మాఱ వలెను

ప్రారంభ విద్యాశాలనుండియే మానసిక, ఆధ్యాత్మిక బలము విద్యార్థియందు స్థిరప్రకృతులగుటకు తోడ్పడు విద్యాసౌకర్యములేర్పరుచబడవలెను. శైశవదశలో అలవడని ఈగొప్పగుణములు పెద్దపెరిగినతర్వాత అలవడుటదుస్సాధ్యము ఇందుకు అట్టిగుణము[illegible] కలఉపాధ్యాయులనియోజించి విద్యార్థులకు అట్టిగుణముల నలవరచుటకు ఆఉపాధ్యాయులకు స్వాతంత్ర్యము నీయవలయును. ఇప్పుడుండు యేర్పాట్లలో అధికసంఖ్యాకులు న్యాయరక్షణమునకు సత్యపాలనమునకును గూడధైర్యముచాలనివారు తయారగుచున్నారు.

ఈదృష్టితో చూచిన యీమధ్య హైద్రాబాదు హిందూప్రజలస్థాయి సంఘముయొక్క కస్టోడియనుగారి ప్రకటనములో విద్యాశాఖవారిచే యివ్వబడినదని [illegible]చబడిన, రామాయణ భారతకథలను నేర్పుటనమునకు సంబంధించిన ఆజ్ఞవంటి ఆజ్ఞలు నిజమైన విద్యాభివృద్ధికి చాల నష్టకారులని ప్రత్యేకముగా చెప్పవలసినపనిలేదు.

## విశ్వవిద్యాలయము యొక్క విధి

మహారాజా బహద్దరుగారి ఉపన్యాసము

[illegible] నవూర్చి ౪ తేది మంగళవారమునాడు సాయంకాలము అడ్డిగిమెట్టులో ఉస్మానియా విశ్వవిద్యాలయ నగరమందు బహుమతి ప్రదానోత్సవసందర్భమున అధ్యక్షతవహించినమహారాజా సర్ కిషన్ ప్రసాద్ బహాదరు గారు విశ్వవిద్యాలయముయొక్క ఆదర్శములను గూర్చి ఉపన్యసించిరి. కార్యక్రమమంత[illegible] ప్రత్యేకముగా వేయబడిన ఒకగుడారములోజరిగెను.

సరిగా సాయంకాలము ౪½ గంటలకు కార్యక్రమ మారంభమయ్యెను. మొదటఖురాను నుండి ప్రొఫెసర్ హబీబుర్‌రహిమాన్‌గారును,సంస్కృతములో హరిహరశాస్త్రిగారును ప్రార్థనలు చేసిరి. పిమ్మట మ. ఘ. వ. నిజాంప్రభువుగారిని మహారాజాబహాదర్‌గారిని, ఉస్మానియా విశ్వవిద్యాలయమును ప్రశంసించుపద్యములు చదువబడెను.

పిమ్మట విశ్వవిద్యాలయాదర్శములు అను విషయమును గూర్చి డాక్టరు మెకంజిగారు ఉపన్యసించిరి.

వారిఉపన్యాసము ముగిసినపిమ్మట మహారాజాబహాదర్‌గారు ఉపన్యసించిరి.

"విశ్వవిద్యాలయనిర్మాణము పూర్తికాబోవుచున్నది. దీనికై అధిక ద్రవ్యమును వెచ్చించుటచే ప్రభుత్వమువారు కలుగునని కోరుకొన్న గొప్పగుణములవలని లాభములు సిద్ధించబోవుచున్నవి. అటువంటి విద్యాసంస్థలో కలసిమెలసియుండు విద్యార్థులును ఉపాధ్యాయులును హైద్రాబాదుప్రజలకును, యిండియాకును ఆదర్శప్రాయులైయుండగలరని, ఆశించబడుచున్నది. ఉపాధ్యాయులు ప్రభుత్వమువారి ఉద్దేశ్యములకు అనుకూలముగ పనిచేసిననేగాని యిదిసాధ్యముకాదు విద్యార్థులు కలిసి నివసించు విశ్వవిద్యాలయములో ఉపాధ్యాయుల బాధ్యత హెచ్చును. నీతి ఆచారము, అల[illegible]ట్లు, ఉపాధ్యాయగాంభీర్యము [illegible] ప్రతిచిన్నవిషయముగూడ విద్యార్థులచెడునుగాని మంచినిగాని నిర్ణయించును. విద్యార్థు[illegible] ఉపాధ్యాయులతోకలసి పనిచేయుచు తేజస్సుకొరకు మంచిగుణము నడవడికొరకును యత్నించిననేగాని విశ్వవిద్యాలయమునకై చేసిన యేర్పాట్లు విజయమంతములనిపించుకొనజాలవు. విద్యార్థులు విద్యనుసంపాదించకుతూహలులై యున్నపుడు వారు తమవిశ్వవిద్యాలయ యొక్క కీర్తివ్యాపింపజేయవలెను.

హైద్రాబాదుయొక్క పరిపాలనమంతయు ఉస్మానియా గ్రాజుయేట్లచేతులలోనికి యేనాడు వచ్చునో అదిచాలమంచిరోజు. ఈఆదర్శమును సాధించుటకై మనగ్రాజుయేట్లు వ్యక్తిపరముగను కలిసియు ప్రయత్నించుట విధియైయున్నది."

తర్వాతమహారాజా బహాదరుగారుయక్సెటెన్షనులెక్చర్లను యిప్పటికంటె యెక్కువగా యేర్పాటుచేసి, ఉస్మానియా విద్యార్థులేగాక యితరనగర ప్రజలుగూడ వాటివల్లలాభము పొందునట్లు చూడవలెననియు, ప్రొఫెసర్లుఅందరును విశ్వవిద్యాలయ ఆవరణలోనేయుండ వలెనని ప్రొవైసు ఛాన్సెలరుగారు విధించవలెననియు సూచించిరి.

ఉపన్యాసానంతరముతుదకు ఒకరినొకరు సత్కరించుకొనిరి.

సదరుఉత్సవమునకు వచ్చినవారిలో ముఖ్యులు నవాబ్‌సర్ అక్బర్ హైదరిగారును, నవాబు మెహిదియార్జంగు గారును, రాజాబహదర్ పండిత్ గిరిలాలుగారును గలరు.

---

[illegible]

---

ఇప్పుడు పహాస్యకి [illegible] సంఘ [illegible] సంఘగరో[illegible] సమాజాచరణ ప్రయాణగా॥ ప్రార్థనామందిరములోకి పిల్లల తెచ్చుటకు నిరాకరించుచున్నారు. [illegible] సమాజావేళల ఆరంభములో పిల్లలనో [illegible] సమాజి భిన్నము కాగలదనియుసర్యాకరమే[illegible] [illegible]పిల్లలను యీ [illegible] యొక్క దక్షిణస్వా[illegible] [illegible]హారమునేర్పరచిరికనక అందులో పిల్లలనేచెరారాదన్నసని [illegible] మహాస్యకి [illegible] తెలుపుచున్నట్లు తెలియుచున్నది.

మహాశయా నిజామత్ [illegible] శాఖనుండి యిట్లు తెలియజేయుచున్నా[illegible] [illegible] [illegible]అన్నివిధముల [illegible] కించినారని తెలియజేయుచున్నారు.

---

## దీర్ఘవైరముచే తుపాకులతో కాల్చుకొనుట

మహబూబనగరుజిల్లాలోని మూసాపేట్ గ్రామములో ఇద్దరుకొండరు చిరకాలము [illegible] వైరము కలిగియుండిరి. తుదకువారి [illegible] ఒకరినొకరు తుపాకులతో కాల్చుకొనిరి. ఇద్దరుగతించిం [illegible] గొప్పగాయములయ్యెను. జిల్లాతహసీల్దారుఆవంతి[illegible] [illegible] [illegible]వారిని పెషకారు[illegible] అక్కడ [illegible] జమాదారు[illegible]. తరువాతవారి [illegible] మోపబడెను.

---

# పండితాగమనము

బ్రహ్మశ్రీ చిదిరెమఠము వీరభద్రశర్మగారు కాశినుండి షోలాపురముజిల్లాలోని దర్శనాలలో మార్చి ౧౬, ౧౭ తేదిలలో జరుగబోవు ద్వితీయవీరశైవధర్మోన్నత పరిషత్తునకు అధ్యక్షపదవిస్వీకరించుటకు రానున్నారు. వీరు నిజాము రాష్ట్రములోని నల్లగొండమండలవాసులు. చిరకాలమునుండి కాశిలో నివాసముచేర్పఱచుకొని నానావ్రతములను సహించి న్యాయవేదాంత వ్యాకరణశాస్త్రములలో గొప్పవిద్వత్తును గడించిరి. సంస్కృతము తెనుగు కన్నడము, మహారాష్ట్రము, ఉరుదూ, హిందీభాషలలో మంచిప్రజ్ఞకలిగినవారు. నిజామురాష్ట్రమునందలి ప్రజాపినయుల సంస్థయగు కాశిలోనుండియు వీరు అభిమానముజూపుచు దోడ్పడుచున్నారు. శ్రీ శర్మగారు వయస్సున చిన్నవారయ్యు విద్వత్తులోనగ్రపంక్తివారు. కాశీపండితసభలో నింతవఱకు అంధ్రులెవరునందని విద్యారత్నబిరుదమును, ఆచార్యవర్గములందు విద్యానిధిబిరుదము వీరలు గడించి యాంధ్రప్రతిభాకీర్తినిలువబెట్టిరి. ఈసంవత్సరము దర్శనతీర్థ మీమాంసమధ్యమపరీక్షకుగూడ కూర్చిరి. అందుగెలుపుబడయుటలో సందేహింపబనిలేదు.

చిరకాలము ప్రవాసమొనరించి విద్యాసంపన్నులై శ్రీవీరభద్రశర్మగారు పదివత్సరాదిప్రాంతమున మాతృభూమిని దర్శింపదలంచి భాగ్యనగరమునకు రానున్నారు. ౩౦–౩౫ సం. వయస్కులు బహువుగ శ్రీశర్మగారి శైవభారతిగ్రంథరత్నములు అతికొలదిపాలమె కాశిలోవదలివచ్చుచుండిరని తెలుపుచున్నారు. నిజామురాష్ట్రమున సుప్రసిద్ధగ్రంథాలయము కావలసిన శ్రీశర్మగారి గ్రంథసమూహము మిగులవిలువగలమైనది. ఇంకనువిశేషించి పర్శ్వంత అనుపలబ్ధములగు శాస్త్రగ్రంథములు భాష్యములు పలుగ్రంథములుగలవు. ఈగ్రంథసముదాయమంతయు మనరాష్ట్రముకు చేరినచో ఉత్తరహిందూస్థానమున ప్రచురింపబడిన మహాగ్రంథసముదాయము అగ్రగణ్య భావములు సమన్వయింపదగిన మహావ్యక్తి మనమధ్య చేరుటయగును. శర్మగారు కాశినగరమున విశాలమయిన భాండాగారము విడిచివచ్చినచో నిటవారికృషి కొంతయో భంగముకలుగును పరస్థలమున గల గ్రంథములెల్ల నష్టమైనచో దీరని లోటగును గాన శ్రీవీరభద్రశర్మగారి శుభాగమనము సార్థకమగునట్లు హితముగజరుగుటకు ఆంధ్రభాషాభిమానులగు మహనీయులు కృషిచేయుట అవసరమనితలంపు. మాయందుకొన్ని నెలలనుండి కాశిలోని విశాలము శ్రీశర్మగారి గ్రంథసామగ్రి తెప్పించుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. ఇటులే విద్యాగురువులు తోడ్పడినచో రాష్ట్రాభ్యుదయమున ప్రముఖపాత్రవహించినవారగుదురు. ఆయా స్థానికులీయంశము గమనింపవలెను.

శేషాద్రి రమణకవులు.

# లాకాలేజీ యూనియను వార్షికోత్సవము

డాక్టరు మెకంజీగారు అధ్యక్షతవహించుట

[స్వకీయవిలేఖరి]

నిన్న సాయంకాలము ఉస్మానియా న్యాయకళాశాల యూనియనుయొక్క వార్షికోత్సవము డాక్టరు మెకంజీగారి ఆధ్యక్షతక్రింద మిక్కిలి ఉల్లాసముగ జరిగినది. సభకు మిసెస్ మెకంజీ జస్టిసు రాజాబహద్దరు బిశ్వేశ్వరనాథు, జస్టిసు రాజాబహద్దరు జస్టిసు గిరిరావు, నాజరుయారు జంగు కొత్వాలు రహమతుయార్జంగు బహద్దరు, ఖాజిపన అక్బరలీ, కలీలుల్లమాగారు మొదలగు ప్రముఖులును కొందరు కాలేజిప్రొఫెసరులును విద్యార్థులును సభ నలంకరించియుండిరి.

ప్రథమమున యూనియను కార్యదర్శిగారు కార్యనివేదికయు మెకంజీగారికి అభినందనమును జదివిరి. ఈసందర్భమున కార్యదర్శిగారు ఇకమీదట ఇతరకాలేజీలలోవలె లాకాలేజీలోనూ దీనికి కొంత విద్యార్థులకు ఉచితవిద్యయు, విద్యార్థివేతనములను ఇచ్చుటకు అంగీకరించినందులకు డాక్టరు మెకంజీగారికి కృతజ్ఞత తెలుపుచు, ఇంతియేగాక ఇంజనీరింగు కాలేజీ మెడికల్ కాలేజీలలోవలె ఉత్కృష్టులుగ నుత్తీర్ణులైనవారికి గజెటెడు యుద్యోగములిచ్చుటకు పూనుకొనుటకు వారికి ప్రత్యేక విద్యార్థివేతనముల నొసంగియు ప్రోత్సహించినచో విద్యార్థులు ఉత్సాహముతో పోటీచేసి లాభమును పొందుటకు వీలగుననుటకు ఆట్టివిర్పాటులను గూడ కావింపగోరి మరియు నియుద్యోగులసంఖ్య తగ్గించుటకై డాక్టరు మెకంజీగారు ప్రవేశపెట్టనున్న విద్యావిధానములోని వృత్తివిద్యలవలన లాభము చేకూరగలదని ఆశించుచున్నామనియును చదివిరి.

దీనికి ప్రత్యుత్తరముగ డాక్టరు మెకంజీగారు యూనియనువారికి కృతజ్ఞతను తెలిపి వారి యూనియనుయొక్క అవసరములను సాధ్యమైనంతవరకు పూర్తిచేయగలమని వాగ్దానముచేసి యిట్లు చెప్పిరి.

“నేను కొలదిరోజులలో యింటికి ఇంగ్లాండునకు పోవుచున్నాను, ఎందుకనగా నేను కొండలనుండి వచ్చినవాడను. నేను కష్టములలో చిక్కినచో విశాలమగు మీ సహాయమును రక్షించగలదని నమ్మకమైన ఆశగలదు”

# చెడు నడవడిగలవారికి శిక్షలు

పోలీసుశాఖవారి ఆజ్ఞలు

ప్రజల చెడునడవడివిషయమున కొన్నినిబంధనలు రక్షకశాఖవారి సదర్ మహకమ్మనుండి ఒకప్రకటన గావింపుచున్నారు. తాజీరాత్ ఆసఫియాదఫాత్ ౨౨౭ మరి ౨౨౮ ప్రకారము శిక్షప్రమేయములు, వాటివివరముక్రింద నుదహరించనైనది.

౧. స్త్రీని అవమానము చేయుటకై చెడ్డమాటలు ఆడుట, బూతులాడుట, కన్నుగీటుట, స్త్రీ మానమునకు భంగము కలుగునట్లు ఏవిధమైనసంజ్ఞగాని చేయుట యిటువంటి దురభ్యాసములుగల వ్యక్తికి రెండుసంవత్సరముల శిక్షగాని మరియే జుర్మానావాకాని లేక రెండూశిక్షలుగాని యివ్వబడును

యెవరికైన ఆపకారంగా ఎట్టి వస్తువుగాని మరియే వ్యాపలతికొరకైన ఎట్టి ముఖ్యస్థలములలో జారత్వచేష్ట నముఖ్యమైనస్థలములలో జారత్వసంబంధపు బూతుమాటలాడిన ముఖ్యమైనచోట్లయందు జారత్వవిషయమైన మాటలు వ్రాసిన లేక జారత్వసంబంధ చిత్రములు వ్రాసినను తగిలించినను శిక్షఒకమాసము లేక జుర్మానా లేక రెండును విధింపబడును.

ప్రజలు దుష్ప్రవర్తనమును దూరముజేయుట మిక్కిలి ముఖ్యావశ్యకమైనది. చెడ్డబుద్ధి నివారణచేయుట మనధర్మము. పనకు స్వప్రవర్తనకు మిక్కిలి భంగముకలిగించు దుష్ప్రవర్తన ఏవిధమైనదైనను ఏవ్యక్తి పైనుదహరించినవానికి వ్యతిరిక్తం నడవడినడిచెనేని రక్షకశాఖవారు జాబితాప్రకారం అమలుచేయుదురు.

## కచేరీల మార్పు

ఆదాలతుదీవాని ఫౌజ్దారీ రిజిస్టరీ, జిల్లా అత్రాపుబల్దా యీసప్తబజారునుండి చాదరఘాటువద్దనున్న సరదారమహల్ బంగ్లాలోకి తే ౧౦ అర్దిబెహస్తు ౧౩౪౦ సాలునాడు మార్చగలరనియు తే ౧౬ అర్దిబెహస్తు ౧౩౪౦ సాలునాడు యిజ్లాసు నిజామతు దీవానీ, మున్సిఫు అదాలతు జిల్లాలుగూడా చేరగలవని తెలియుచున్నది.

తరువాత ఉపాధ్యక్షులు యూనియనుపక్షమున సభాసదులందరికి కృతజ్ఞతావందనము అర్పించినపిదప సభ్యుల ఫొటోచిత్రము తీసికొనబడెను. పిమ్మట సహాసముల అల్పాహారపుదినుసులతోను, గాన్యమయిన సంగీతముతోను సత్కరింపబడిరి.

## లండనులో యిండియా విషయములు

ఇండియాబిల్లు చర్చ పార్లమెంటులో జరుగుచున్నది. ఫెడరేషను విధానము మాత్రము చర్చ జరుగుచుండగా భారతదేశములోని సంస్థానాధీశులు సమావేశమై తాము యీ ఫెడరేషనులో చేరుటకు తగినరీతిగా అంగీకారయోగ్యముగా ఫెడరేషను విధానము సవరించబడలేదనియు ఆ ఫెడరేషను నిబంధనల ననుసరించి చేరుటకు తాము సిద్ధముగా లేమనియు బొంబాయిలో సభచేసి తీర్మానించిరి. సంస్థానాధీశులు యీప్రకారముగా తీర్మానము చేయుటవల్ల ఇక్కడ పార్లమెంటు సభ్యులకు గుండెగుభేలు మనుచున్నదని కొందరు భయపడుచున్నారు కాబోలు. కానివారికి గుండెగుభేలు మనలేదు. చర్చిలుగారు ఇండియా బిల్లును ఉద్దేశించి తాము చెప్పినమాటలే నిజమైనవని ఆనందించిరి. ఇప్పుడు సంస్థానాధీశులు ఆలోచించి ఫెడరేషనులో చేరుటకు సిద్ధముగా లేమనుట వలన విధానమునే మార్చవలసివచ్చును. కాని రేపు జార్జిచక్రవర్తిగారి జూబిలీ ఉత్సవ మే నెలలో జరుగునప్పుడు సంస్థానాధీశులకు కొన్ని గౌరవములు ఎక్కువ ఇవ్వబడును. ఇట్టి గౌరవములతో పాటు కొన్ని అధికారములు యివ్వబడును. అగౌరవాధిక్యతలతో వారు తప్పక ఉబ్బిపోవుదురు. ఫెడరేషనులో సంస్థానాధీశులు చేరవలసినదే. కానిచో వారికి నష్టము. సంస్థానాధీశుల జయకరముగా ఫెడరేషనులో చేరవలెననియే ఫెడరల్ విధానము తయారుచేశారు. ప్రాంతీయ స్వపరిపాలన అమలులోనికి వచ్చిన రాష్ట్రములో ఫెడరల్ విధానములో మార్పులు సంస్థానాధీశులు ఫెడరేషనులో చేరితేనే గాని జరుగవని వెల్లడి చేసినారు.

### సోషలిస్టు పక్షము-భారత దేశాభిమానము

ఇంగ్లాండులోని కార్మికపక్షములో తీవ్రవాదులగు సోషలిస్టు సమితివారు కొందరు భారతదేశమునకు పరిపూర్ణ స్వాతంత్ర్యమివ్వవలెనని వాదించుచున్నారు. భారతదేశపు మాత్రము రాజ్యాంగవిధానము భారతీయులే చేసికొనవలెనని వారు తీర్మానించిరి. ఈ తీర్మానమును ఇండియాలో ప్రాంతీయ లాబ్బీ గాను శ్రద్ధతో మనదేశములో అభిమానులు బయటకు తెచ్చిరి.

### లాంకషైరు వర్తకుల ఆశాభంగము

భారతదేశప్రభుత్వము లాంకషైరు గుడ్డలపై ప్రకటింపబడినవి. లాంకషైరునుండి భారతదేశమునకు దిగుమతి అగుగుడ్డలపై సుంకము తగ్గించబడిన లాంకషైరు వర్తకులు భారతదేశముతో వ్యాపారము అభివృద్ధియగునని ఆశించిరి. బ్రిటీషువస్తువులపై సుంకము తగ్గించెదమని ఎప్పుడును చెప్పలేదు. అందువలన లాంకషైరు వర్తకులకు ఆశాభంగము కలిగినది. భారతదేశ వ్యాపారము బ్రిటీషు వారి చేతిలోనుండి తొలగిపోవుచున్నది. స్వతంత్రులైన భారతీయ ప్రభుత్వమే యీరీతిగా వ్యవహరించుచున్నదా, బ్రిటీషువారిని వారి తేడబుద్ధితో చూస్తున్నారని చాటింపవలెనా?

బ్రిటీషు వ్యాపారసమితివారు ఇటీవల ఒక ప్రకటన చేసిరి. భారతదేశముకొరకు ఇదెంతో మేలుకలిగించునని తెలియజేసిరి. ఒట్టావా ఒడంబడిక భారతదేశమునకు నష్టము కలిగించుచున్నదని వాదించిన వారు ఒట్టావా ఒడంబడిక రద్దుపరచవలెనని కోరుచున్నారు. బ్రిటీషు వారికి ఎక్కువ లాభము కలుగవలెనని కోరుచున్నారు.

ఈప్రత్యేక వ్యాపారసమితివారు ఇండియాబిల్లులో ఫెడరల్ విధానము మార్చవలెనని సంస్థానాధీశులు, వి.సి. యస్ వర్తక ఉద్యోగులు ఈబిల్లును ప్రతిఘటించెదమనిరి. బిల్లు అమలులోనికి వచ్చిన తరువాత కొంత కాలము వేచియుండవలసినదే.

ఈ నూతనవిధానమువల్ల ౧౮౫౮ నాటి మింటో మార్లే సంస్కరణముల నాటి రాజ్యాంగ విధానములో రాజాలకు మహారాజాలకు ఐశ్వర్యవంతులకు భూస్వాములకు అధికారప్రాబల్యము కలిగెను. బ్రిటీషు సామ్రాజ్య ప్రభుత్వమువారి ద్వారా స్థిరముగా సాగించుటకై బందోబస్తులు చేయబడుచున్నవి. ఈ కారణముల వలన ఈ విధానమే ఉత్తమమని తోచుచున్నది.

### పటేలుగారికి స్మారక చిహ్నము

ఆ సెంబ్లీ సభను ప్రెసిడెంటుగా నుండిన పటేలుగారు ఆ స్వర్గస్థులై యూరోపులో చనిపోయిరి. వారి స్మరణార్థమై యొక స్మారకచిహ్నము ఈ మార్చినెలలో సమర్పించవలెనని సంకల్పింపబడినది. అందుచేత వారి భారతదేశాభిమానమును స్మరించుచు పటేలుగారు యూరోపునకు వచ్చిన సమయమున భారతదేశమును గూర్చి యూరోపియనులకు సరియైన జ్ఞానము కలుగజేయుటకై చాల పాటుపడిరి. ఆ పటేలుగారి జ్ఞాపకార్థము వారి పేరిట యిండియాకు సంబంధించిన కార్యములకై వినియోగించబడును.

## దంపుడు బియ్యమునకు మరియొక సర్టిఫికేటు

బెంగుళూరు, మార్చి ౯:—

రైతులకు మిల్లు బియ్యము కన్న దంపుడు బియ్యము ఎక్కువ ఆరోగ్యకరమని నిపుణులు పరిశోధనలో కనుగొన్నారు. ఇందువల్లనే మైసూరు ప్రభుత్వము దేశమంతట దంపుడు బియ్యము ప్రచారము చేయవలెనని నిశ్చయించిరి. ఇందులో ప్రభుత్వము ముఖ్యమైన పనిలో జరుపుచున్నది.

మరలమిల్లులలో బియ్యము తయారగుటవలన ఆరోగ్యమునకు హాని కలుగును. ఫాక్టరీలు లేనప్పుడు స్త్రీలు చేతితో దంపుచుండిరి. ఇందుమూలమున పనిలేనివారికి పని కలుగుచుండెను. యంత్రముల మూలమున వారికి పని పోయినది. పూర్వకాలమున దంపుడు బియ్యమే వాడుకలో ఉండెను. ప్రస్తుతము నిరుద్యోగ సమస్య ప్రబలియున్నది. నిరుద్యోగ సమస్య నివారించుటకు దంపుడు బియ్యము వాడకము అభివృద్ధిచేయవలెనని జిల్లా అధికారులకు ప్రభుత్వము ఆజ్ఞాపించిరి. దంపుడు బియ్యము మార్కెట్టులో ఎక్కువ ఖర్చు అగునట్లు చేయవలెనని సొసైటీలకు సూచించిరి.

## చెన్నపురి మంత్రులపై విశ్వాస రాహిత్యము

శాసనసభలో ప్రతిపాదన

ప్రస్తుతము కాంగ్రెసు పక్షము అధ్యక్షులు అనుమతితో, ప్రభుత్వమువారి మంత్రుల యందు విశ్వాసము లేదని "ఈ ప్రతిపాదనము" జస్టిసు పార్టీ మంత్రులపై సభ్యులు ప్రతిపాదన చేసిరి.

అధ్యక్షుడు ప్రతిపాదన సక్రమముగా నున్నదని నిర్ణయించి, ప్రతిపాదనకు మద్దతుగా ఎందరు సభ్యులున్నారో లేచి నిలువవలెనని కోరిరి.

ప్రతిపాదనకు అనుకూలముగా జస్టిసు పక్షమువారు తప్ప ఇతర పక్షముల వారు లేచి నిలిచిరి. ఏ. రంగనాథ మొదలియారు, దివాన్ బహదూర్ ఎం. గోపాలస్వామి మొదలియారు, స్వామి సహజానందం గారు, సి. యస్. రత్నసభాపతి ము...

తియారు ఓ. ఎం. నారాయణస్వామి శెట్టిగారు ప్రతిపాదన పక్షమున అందరి సభ్యులందరును ప్రతిపాదనను బలపరచిరి.

విశ్వాసరాహిత్య తీర్మానమును ప్రతిపాదించుటకు సభ్యులు అంగీకారము చూపినందున, ఆ తీర్మానము చర్చకు వచ్చును. అధ్యక్షుడు ఇది ప్రతిపాదన చర్చించుటకు తేదీ నిర్ణయించి, ఆ తేదీన ప్రతిపాదన చర్చకు తీసుకొనబడునని అధ్యక్షుడు ప్రకటించెను.

## ఇండియాలో జపాను సైకిళ్లు అధికమగుట

ఇతరదేశములనుండి యిండియాకు సైకిళ్లు వచ్చుచున్న దేశములలో జపానుదేశము ముందంజ వేయుచున్నది. జపాను రెండవదిగానున్నది. ఫ్రాన్సు జర్మనీ దేశములనుండి సైకిళ్లు దిగుమతులు పూర్తిగా నిలిచిపోయినవి. 1931–32లో జపానునుండి 2198 సైకిళ్లు వచ్చెను. 1933–34లో 21 మాత్రమే వచ్చెను. 1929–30లో ఫ్రాన్సునుండి 1918 సైకిళ్లు వచ్చెను. 1933–34లో ఒక్కటియు రాలేదు. బ్రిటనునుండి యును, బ్రిటిషుసామ్రాజ్యమందలి దేశములనుండి యును 1929–30 లో వచ్చినదానిలో సగము మాత్రమే 1933–34లో వచ్చినవి. 1929–30లో జపానువారు అమ్మినదానికి సంఖ్యకంటె 1933–34 లో 61.6 రెట్లు హెచ్చుగా అమ్మిరి. ఇక్కడ అన్ని దేశములకు కలిగిన నష్టమంతయు జపానుకు లాభమే. సామ్రాజ్యము నుండి వచ్చుచున్న సైకిళ్లధరలకంటె జపానువి ఒక్కరీతిగా చౌకయున్నవి. 1929–30లో జపాను సైకిళ్ల ధరకంటె 1933–34లో 100కి 38వంతున తగ్గినది. అందువలన జపాను సైకిళ్లు సంఖ్య 61.6 రెట్లు హెచ్చినను వాటి మొత్తధరను 159 మాత్రమే హెచ్చుచుండెను. 1929–30లో దిగుమతులు మిక్కిలి హెచ్చుగాను 1931–32లో మిక్కిలి తక్కువగానుండెను తరువాత మరల క్రమముగా హెచ్చెను. ఇప్పుడు ఇండియాలో జపానునుండి బొంబాయి రాష్ట్రమునకే సైకిళ్లు మిక్కిలి హెచ్చుగా వచ్చుచున్నవి. 1933–34లో బొంబాయికి 28210 యును బెంగాలుకు 27864లు కలవు. బొంబాయికి చేరినవాటి ఖరీదు 7.71,875 రూపాయలు. బెంగాలుకు వచ్చినవాటి ఖరీదు 8,05,882. బొంబాయికి జపానునుండి దిగుమతి చేయుటచే తక్కువఖరీదుకు హెచ్చుసంఖ్య సైకిళ్లు వచ్చినవి.

## కలకత్తా మేయరుమీద వ్యభిచారపు నేరము

కలకత్తా, మార్చి ౧౦:

కలకత్తా మేయరు పలువురు మీద నేరము మోపబడినది. మేయరు నేరారోపణ విచారణ ... బారిష్టరుగారగు శ్రీ ఎస్. కె. ... యొకట చేయని చారిత్రకలవచ్చినప్పుడు. ఆరోపణలు ... జనసమూహము క్రిక్కిరిసి ...

ముద్దాయి క్రిమినలు కోర్టులో ప్రాసిక్యూషను ... ఈ అనిరీక్షితముగా ... ముద్దాయి కలకత్తా మేయరు ... కలిగియున్నది; మేయరు ...

కేసు విచారణ సమయమున ... బయట నుంచిరి ... వచ్చియుండిన న్యాయవాది ... బయట మిగిలినవారిని కోర్టులోపల ... చేయబడెను.

### తీర్పు విరుద్ధ సాక్ష్యము

అభియోగపు రోజున తెలుపబడుట, మేయరు ... ప్రకటించిన ... క్రమముగా ... పోలీసు ... సాక్ష్యము ... గారు తెలిపిరి.

# రాయచూరులో క్షామపరిస్థితులు

## శ్రీమతి పద్మజాదేవిగారి అభిప్రాయము

శ్రీమతి పద్మజానాయుడుగారు వివిధపత్రికలకు యీక్రిందివిధముగ బహిరంగ ప్రకటనము నకు పంపినారు:— ఇది మొన్నటి సుబేదక్కన్ పత్రికలోను, సోమవారమునాటి రయ్యతు పత్రికలోను ప్రకటింపబడినది:—

నేను రాయచూరుజిల్లాలోను, కొప్పల్ జాగీరులోను క్షామముగల ప్రాంతములకు పోయి చూచివచ్చినప్పటినుండియు, అక్కడ పరిస్థితులెంత దారుణముగనున్నవని నాఅభిప్రాయమును పలుమారు కోరియున్నారు. క్షామముబాధగల ప్రాంతములలో బాధితులకు చేయబడుచున్న యేర్పాటులు సరిపోవునని చెప్పుటకు సాధ్యమగునో లేదో కనుగొని తెల్పవలసినదని హైదరాబాదు ఉత్తరప్రదేశ సోషలిస్టు సంఘమువారు నన్ను అక్కడికి పంపియుండిరి. అందువల్ల ఆసంఘము తెల్పినపని పూర్తి చేయునంతవరకు నేను నాసొంత అభిప్రాయములను ప్రకటించుటకు స్వతంత్రించలేకపోతిని. నేనిప్పుడు నాసొంతఅభిప్రాయములను మాత్రమే ప్రకటించుచున్నానని, యీ యభిప్రాయములకు పయిచెప్పినసంఘమువారు యేవిధముగను బాధ్యులు గారనియు నేను మొదట స్పష్టముచేయుచున్నాను.

రాయచూరులో క్షామముగల ఆయిదు తాలూకాలను, కొప్పల్ జాగీరునుకూడ నేనుపోయి చూచి, యచ్చట నెలకొనియున్న పరిస్థితులనుగూర్చి విశదముగ యడిగి కనుగొంటిని. నాకుదోచిన యభిప్రాయములు నేనుప్రకటించుచున్న వివేదికలో చేర్చిన ప్రాతిపదికలనుబట్టియును, నన్ను దిగా పరిశీలించినతరువాతనే కలిగినవి. ఈవిషయముతో యెక్కువసంబంధముగల అధికారులు యిప్పుడచ్చటనున్నపరిస్థితులను "స్కేర్సిటీ" (Scarcity) యనవలయునా లేక "ఫామిన్" (Famine) యనవలయునా? ఎట్లనిన యధార్థము గానుండును అనువాదములో నేనుపడియున్నను, యిప్పుడు కొప్పల్ జాగీరులోను, రాయచూరుజిల్లాలోనియనేకతాలూకాల (మాన్వి, సింధనూరు, లింగసుగూరు. ముస్కి గంగావతి లలో నేనుచాల తీవ్రమయిన క్షామము ప్రబలియున్నదని ప్రకటించుటకునాకేమియు సంకోచములేదు; యీపరిస్థితిని బాగుపరచుటకై తగినచర్య యింతవరకును తీసికొనబడలేదనికూడ నేను దృఢముగ చెప్పగలను.

ఈప్రాంతముల వన్నిటిలోను వరుసగా కొన్నియేండ్లనుండి చాలినంతవర్షము కురియక, కురిసినంతవరకైనను అతివృష్టిరూపముగ నష్టకరమై, గతసంవత్సరము కారులో వరము బొత్తిగా యెక్కడగాని లేకపోయినందువలన, రైతులలో చాలగొప్పకష్టమేర్పడినది. ఖరీపుపయిరు యేమాత్రముగాని ఫలించనందువల్ల సర్కారువారు రాయచూరు జిల్లాలో ఖరీపుకిస్తు పై రూపాయలో [illegible] అణాలవంతున బకాయిరంపాయుండుటకు అనుమతించిరి. ముఖ్యముగా యీ సాయిలు రెండుఅణాలవంతున అర్థికపరిస్థితికారణముచే రాష్ట్రమంతట తక్కువచేయబడినప్పటికిని సాక్షీచేసినవిధముగ మాఫీ చేయబడెను. అంతేగాక ప్రభుత్వము [illegible] లక్షల తకావీబియ్యముకూడ పంచిపెట్టిరి. [illegible] లక్షలను క్షామబాధానివారణకై మంజూరి చేసిరి.

కాని కొప్పలులో, యీరాష్ట్రమందలి తక్కినజాగీర్లలోవలెనే, స్వకీయమైన పరిపాలన జరుగుచున్నట్లు స్పష్టమగుచున్నది అంతయుమంచి యేమియు లేకుండుట విచారకరము. అక్కడ ఖరీపుపయిర్లు పండనందున మాఫీ గాని, బకాయిరంగాని అనుగ్రహించబడలేదు.

అనేకచోట్లనుండి భూమిపన్ను కఠినముగా వసూలుచేయబడుటవల్ల, చెల్లించజాలని రైతులు తమ గ్రామములను వదలి బ్రిటిషుయిండియాకు పోవలసినదికాదు. ఆబ్రిటిషుయిండియాలో వీరిని ఆదరించువారు లేరు; వీరికి అక్కడపని చిక్కునని గాని వీరువృద్ధికి రాగలరని గాని దృఢముగు ఆశయైనను లేదు.

రాయచూరు జిల్లాలో మూడి కొంతవరకు పశువులమేతకొరకై జిల్లాలోనే యితరసారవంతమైన ప్రాంతములనుండి, వారి [illegible] పనిసంపాదించుకొనుటకై బ్రిటిషుయిండియాకును యెట్లు అనేకులు తమపశుసంపదను [illegible] సరిహద్దుప్రాంతములకు పోయినారు. "క్షామనివారణకై చేయబడుచున్నపనుల" వలన చాలమందికి పనిచిక్కుచున్నది. అరకొరపులసినిగాని, పనిచేయవలసినకొలముగాని యేపనియైనను నేర్పులేని రైతులకు తగినదికాదు. రైతుకు సాధారణముగా వ్యవసాయసంబంధములగు పనులుమాత్రమే తెలియును. అయితే యిక్కడచేయవలసినపని రోడ్డుకంకరకొట్టుటలువేయుట, కంకరనేలను గడ్డపారసుత్రవ్వుట దీనికి అనేకసుగల పనివారుఅవసరము. అదియుగాక యిప్పటికి రైతు చాలరోజులనుండి వరుసగా చాలినంత ఆహారము లేనందువల్ల, చిక్కినంత ఆహారమైనను మంచిదికానందువల్ల చాలవరకు బలహీనుడైనాడు. అటువంటిస్థితిలో అతనుకంకరగొట్టుటవంటి పనులేమిచేయగలడు? అందువల్ల అతడు తనకు తనకుటుంబమునకు ఆహారమునకును, మేతలేక అల్లాడుచున్న తనపశువులకు మేతకొనుటకును చాలినంత సంపాదించుట సాధ్యముకాదు. ప్రతిచోటను పశువులు మేతగాని, త్రాగుటకు నీళ్లుగాని లేక మహాభయంకరమగు బాధ ననుభవించుచున్నవి. ఇప్పటికే పూర్వపు పశుసంఖ్య రాయచూరు జిల్లాలో నూటికి ౨౦ వంతున తగ్గినది.

ఇంక యిప్పుడు మేతయు, త్రాగుటకునీరున్ను దొరకుటకు చాలిన తగుయేర్పాట్లు చేయుటకు వెంటనే ప్రయత్నము చేయకున్నచో, రైతులు నిరాశచే ౮౦—౧౦ రూపాయల వెలగలపశువులను కసాయివానికి చంపుటకై ఒక్కొక్కటి రెండుమూడురూపాయిలవంతున అమ్మవలసి వచ్చును. అప్పుడుయీజిల్లాలోఒక్క పశువుగానిలేనిసమయము రాగలదు.

రాబోవుసంవత్సరములో తగినంత వర్షముపడినప్పటికి పడకపోవచ్చును. ఒకవేళపడినను రైతువ్యవసాయ సంబంధములగుపనులను చేయజాలడు. రాయచూరులోను కొప్పలులోను రైతులు తమపశువులను అమ్మివేయుట యేగాక తమకుండుపాత్రలు, వ్యవసాయపుపనిముట్లు, అఖరుకు గృహోపకరణములు మొదలగునవి ప్రతిదానినియ్యము అమ్మవలసివచ్చెను. ఇప్పుడువారికి పంటలుపండని భూములు తప్పమరేదియు లేదు. ఆభూములనువారు రెహానుపెట్టి తమకుకావలసినది అప్పుతెచ్చుకొనలేరు, వాటినిఅమ్ముకొనలేరు. రబ్బీపైన్ను ఖరీపుపై యెంతనష్టమైనదో అంతనష్టమైనది. మాన్వి, సింధనూరు తాలూకాలలోను, కొప్పలులోను పోవునప్పుడు, యిప్పటికే కోతకుసిద్ధమైయుండవలసిన భూములుపైర్లుకొలది యిదివరకెన్నడుగాని సాగుబడిచేయకొనట్లు కనుపించును. కొంచముపెరిగినట్టివిన్ని, ప్రతిపైరులు యేమాత్రము సూచిగలేవు. వీనికైనను రాయచూరులోను, కొప్పలులోను జనవరి కడపటివారమందు అకస్మికముగ పడినఅతివర్షము వలన చాలనష్టమువ ముగ కలిగినది. మరియుకొప్పలులో మొలకలెత్తినపైరు నూ ౩౦౦౦౦ అవంప నష్టమయ్యెను. కొప్పల్ జాగీరులోయీ మధ్యనే రబ్బీకిస్తీలపై రూపాయలో [illegible] అణాలమాఫీకిన్ని [illegible] అణాలబకాయింపునుకు అజమాయిషీ; రాయచూరుజిల్లాగుండాటుకం [illegible] క్షామపరిమన కార్యములను చేయుటకు [illegible] ౧౦౦౦౦ లు అనుమతించబడినవి. అవి యెప్పటిగానుండునో [illegible]ను, కొనిరాయచూరులో యింతవరకును రబ్బీకిస్తీలపై మాఫీ చేయబడనేలేదు.

కొప్పలులోను, రాయచూరులోను పరిస్థితులు రాయలసీమలో పరిస్థితులను బోలియున్నవి. మద్రాసు అక్కడ ప్రభుత్వమునుచూడుడు. బళ్లారి ప్రభుత్వము అక్కడిరైతులు రాబోవుకాలమ నెలలలో జీవించుటకై పనులనుయిచ్చుటకు కష్టము సూచించి వెంటనే క్షామమని ప్రకటించినది. రాయచూరులోను, కొప్పలులోనుకూడ అట్లెప్రకటించి, అట్టి ప్రకటనవలన మోయవలసిన బాధ్యతలను నిస్సంకోచముగ అంగీకరించుట అత్యవసరము. రాయచూరులోను కొప్పలులోను గ్రామములలో పోవు వారికెవరికిగాని యీవిషయమై సందేహము ఉండజాలదు.

రాయచూరుజిల్లాలోను కొప్పలు జాగీరులోను నేను, గ్రామముగ్రామము చూచినాను. ప్రతిచోటను నేను [illegible] తో ప్రాణముతోయున్న [illegible] చిక్కి బాధపడు పశువులను, చిక్కిపోయినపిల్లలను, అకలి [illegible] ముఖములతో మందిరకును యింతకుముందెన్నడు చవియెరుగని కష్టములను భవించవలెనో యని దిగులుతోనిండిన కన్నీటిపూవులతోను మనుష్యులను గాంచితిని. సాధారణముగా యిండియాలో పల్లెజీవనము అనగానే దారిద్ర్యము, బలహీనత. ఈయనుభవముతో బాగాంతెలిసినకు పరిచయముగలవారుకూడ పైచెప్పినవాటినిచూచిన విపత్తి స్పష్టముకాగలదు. ఈవిపత్తిని తత్సంబంధఅధికారులు తామునుచూడక యితరులను చూడనీయకుండుటకు నిర్ణయించికొన్నట్లున్నది. ఇది దురదృష్టము రాయచూరులోను కొప్పలులోను పరిస్థితులను గూర్చి విచారణచేయుట ప్రతివానికిని న్యాయమైన హక్కుకదా! కాని యీవిషయమునకు సంబంధించిన ప్రభుత్వాధికారులు యెవరువిచారణచేసిన యేమగునోయని విపరీతమైనభీతిని పొని వెఱ్ఱిభయముచూపుచున్నారు. ఇదిగమనించిన ఆ అధికారులమనస్సులలో చేయవలసినపను లెన్నియో చేయబడలేదనియు, చేయవలసినపను లెన్నియో తమలోచేయబడినవనియు భయమున్నదోయేమోనని యెవరికైనను ఆశ్చర్యముకలుగవచ్చును. రాయచూరు, కొప్పలులను పోవుటలో నాముఖ్యోద్దేశ్యమేమియని నన్నుకూడ ప్రశ్నించియున్నారు. నేనుఅక్కడ క్షామపరిహారమునకై చేయబడుచుండు పనులవల్ల పొట్టకూడు వెళ్లదీసికొనువారిని అపనులను చేయవద్దనియు పన్నులుకట్టవద్దనియు యింకను యిట్టియితర ఉద్దేశ్యములేవో మనస్సులో పెట్టుకొని వాటినిగూర్చి ప్రచారముచేయుటకై పోయియుంటినవియు అనుమానముమ వ్యాపింపజేయుటకు యత్నము చేయబడెను. ఇటువంటిఅనుమానములను ఆహారములేక జీవచ్ఛవములైయున్న వారికి సంబంధించినసందర్భములో సూచించుటలోయుక్తిలేదు. ప్రభుత్వమువారు నిజముగా రాయచూరుప్రజలకు సేవచేయుటకెవరు బుద్ధితోవచ్చు ప్రతివారియెడలను యిట్లుఅనుమానపడుచున్నచో, అందువల్ల పరిపాలనలో యేవో లోపమున్నదనియు, విచారణచేయుటచే ఆదిబైటపడునని యు అనుమానమేర్పడుటయేగాక రాయచూరు, కొప్పలుప్రజలకు హైదరాబాదుప్రజల సానుభూతి, సహాయములులేకుండ చేయుటయగును. రాయచూరులోను కొప్పలులోను యిపుడుండుపరిస్థితులనుగూర్చియు, క్షామపరిహారమునకై యింతవరకు చేయబడినపనులనుగూర్చియు సరిగా తెలుపవలసినదని ప్రభుత్వమువారినికోరుటకు ప్రజలకుహక్కుగలదు. అంతేగాక అట్లుఅడిగి తెలుసుకొనుట ప్రజలవిధి. ఎందువల్లననగా యింతవరకు చేయబడినపని క్షామపరిహారమునకు చాలునా చాలదాయని ప్రజలు తమంతటామే తెలిసికొనవలెను. క్షామమునకు గురియైన ప్రాంతములో—ఇందులో బీజపూరున్నా రాయలసీమయు చేరియున్నవి—ఇందువల్ల అత్యల్పవర్షము మాత్రమే కల్గి యుండుటకాక కూడులేక మాడుస్థితిలోనుండు వేలకొలది మందికి కొంచెము రక్షణమొసంగుటకు గట్టిప్రయత్నము యేమైనచేయబడెనేదో చెప్పవలసినదని కూడ ప్రభుత్వమువారిని అడుగుట ప్రజలవిధి. అడవులవృద్ధిచేయుట మేతనిచ్చుపైరులు వేయుటకు విస్తీర్ణమునువృద్ధిచేయుట, చేతితో నూలువడకుట, నేయుట, కుప్పవేయుట మొదలగు గృహపరిశ్రమలకు ఆ జిల్లాలోగల గొప్ప అవకాశములను సంపూర్ణముగ వృద్ధిచేయుట —యిట్టివిధానమును అనుసరించినచో రైతుకు వ్యవసాయమునకు వచ్చు ఆదాయమునకుతోడుగా శాశ్వతమైన యితర ఆదాయమార్గములను చూపించినట్లగును.

వీటికన్నింటికి తోడుగా నీటిపారుదల సౌకర్యములకు ఎదో యొకమంచి యేర్పాటుచేసిన రైతును ప్రతిసంవత్సరము వర్షముపై ఆధారపడకుండ చేసిరక్షించినట్లగును.

తుంగభద్రా ప్రాజెక్టును గూర్చి యిప్పుడు దానికి సంబంధించిన వివిధప్రభుత్వములు విద్యాసంస్థలలోవలె వాదోపవాదములతో కాలము వృథాచేయుచున్నవి, ఆప్రాజెక్టును ఆచరణలో సాధించినచో, అందువల్ల రాయచూరుయొక్క భావిచరిత్రయంతయు మారి, అక్కడి ప్రజలు యెల్లప్పుడు సరిగాతిండిలేక మాడుచు తమ భావిగతి యెట్లోనని దృఢమనస్సు లేక శారీరకముగను మానసికముగను వృద్ధిలేనిస్థితినుండి తప్పించుకొని హైదరాబాదుయొక్క అభివృద్ధికి తోడ్పడగల్గునంత స్థితికి వచ్చుటకు అవకాశ మేర్పడును.

[illegible] ఆదాయమునకు వచ్చిన పెంకలలో చెప్పినట్లు [illegible] కోట్ల [illegible] లక్షల [illegible] యున్నచో [illegible] గలదని చెప్పబడుచున్న రాయచూరు, కొప్పల్. [illegible] జిల్లాల ప్రజలకు [illegible] వెంటనే ఖర్చుపెట్టవలసినదని కోరుటకు ప్రజలకు హక్కుగలదు.

ప్రభుత్వమువారు [illegible] చేయవలసిన విషయకార్యములను చేయుటకు [illegible] నేను స్త్రీపురుషులు పసిపిల్లలు [illegible] భావముతో [illegible] క్షామపరిహారము [illegible] వేయుడి త్వరపడి [illegible] ప్రతిప్రాణికిని జీవించుటకు హక్కుగలదు, [illegible] యీయనుగుర్తించుట ముఖ్యము."

## ఆరోగ్యపు సినీమాకారు సంచారము

నిజామాబాదు మెదకు నల్లగొండ వరంగల్లు మహబూబునగరు గుల్బర్గా జిల్లాలలో ఆరోగ్యాంశబోధమునకు సినీమాకారుయొక్క సంచార కార్యక్రమము. యీవిధముగ సర్కారు ఆరోగ్యాధికారిచే నిర్ణీతమైనది.

| | | |
|---|---|---|
| ౮ మొదలు ౯ తర్థిబెహాసు ౧౩౪౪ ఫ. వరకు | | సిద్దిపేట |
| ౧౦. మే. ౧౧ వరకు | ,, | చేర్యాల |
| ౧౨ | ,, | బచ్చన్నపేట |
| ౧౩. | ,, | ఆలేరు |
| ౧౪. మే. ౧౫ వరకు | ,, | జనగామ |
| ౧౬. | ,, | రామారెడ్డిగుడ |
| ౧౭. | ,, | నాగవరం |
| ౧౮. మే. ౧౯ వరకు | ,, | సూర్యాపేట |
| ౨౦. | ,, | నాయకన్గూడ |
| ౨౧. మే. ౨౪ వరకు | ,, | ఖమ్మంమెట్టు |
| ౨౫. | ,, | బూర్గంపహాడు |
| ౨౬. మే. ౧౧ | ఖుర్దాదు వరకు | బూర్గంపహాడు |
| ౧౨. మే. ౧౩ వరకు | ,, | పాల్వంచ |
| ౧౪. | ,, | అనిసెట్టిపల్లి |
| ౧౫. | ,, | కొదంపూడి |
| ౧౬. మే. ౧౭ వరకు | ,, | యెల్లందులపహాడు |
| ౧౮. మే. ౨౧ వ | ,, | ఖమ్మంమెట్టు |
| ౨౨ | ,, | ఖమ్మంమెట్టు |
| ౨౩. | ,, | నేలకొండపల్లి |
| ౨౪ | ,, | కోదాడు |
| ౨౫. మే. ౨౬ వరకు | ,, | హుజూర్నగర్ |
| ౨౭ | ,, | మునగాల |
| ౨౮. | ,, | నక్రేకల్ |
| ౨౯. | ,, | పానూరి |
| ౩౦. | ,, | రాంచర్ల |
| ౩౧. మే. ౧ వ | తీరు వరకు | మిర్యాలగూడ |
| ౨. మే. ౪. వరకు | ,, | దేవరకొండ |
| ౫. | ,, | చార్కొండ |
| ౬. మే. ౭ వ. | ,, | కల్వకుర్తి |
| ౮. | ,, | తెల్కపల్లి |
| ౯. | ,, | లింగాల |
| ౧౦. మే. ౧౧ వ. | ,, | అమరాబాదు |
| ౧౨. మే. ౧౩ వ. | ,, | నాగరకర్నూలు |
| ౧౪. | ,, | జెడ్చర్ల |
| ౧౫. | ,, | కోయిలకొండ |
| ౧౬. | ,, | మొహమ్మదాబాదు |
| ౧౭. మే. ౧౮ వ. | ,, | కొస్గి |
| ౧౯. మే. ౨౦ వ. | ,, | కొడంగల్ |
| ౨౧ మే ౨౨ వ. | ,, | తాండూరు |
| ౨౩. మే. ౨౪ వ. | ,, | చించోలి |
| ౨౫. | ,, | మిర్జాల |
| ౨౬. | ,, | మాయంపేట |
| ౨౭. మే. ౨౯ వ. | ,, | పర్గి |
| ౩౧. | ,, | హైదరాబాదు. |

### మహమ్మదీయులకు ఆయుధనిషేధము

బక్రీదు మొహరంపండుగలలో అల్లరులుజరుగకుండ చేయుటకు ఢిల్లీచీఫ్కమీషనరు మార్చి౧౧నుండి రెండునెలలవరకు ౧౪౪ సెక్షనునకులలో పెట్టెను. తమవిధిని నెరవేర్చుచున్న ప్రభుత్వోద్యోగులుతప్ప మరెవరును తుపాకులు పిస్తోలు శస్త్రములున్నగు నేయుధమును వెంటనుంచుకొని ప్రాతఢిల్లీ క్రొత్తఢిల్లీ మునిసిపలుసరిహద్దులు విడిలుటైనులు! కోట మున్నగుప్రాంతములలో పెరుగగూడదు. ఈ ఆయుధములను రాళ్లుయిటుకలుమున్నగువానిని యీప్రాంతములలో నేయింటిలోను చేర్చియుంచగూడదు.ఆవియీ అర్డరులో నున్నది.

### మైసూరు స్త్రీవిద్యలో ౫ సంవత్సర స్కీము

బెంగుళూరు, మార్చి ౮:-

మైసూరుస్త్రీల మహాసభా ప్రతినిధులు దివాను సర్ మిర్జాఇస్మాయిల్ గారిని సందర్శించిరి. మైసూరు రాజ్యములో స్త్రీలవిద్యాభివృద్ధికై వారు తయారుచేసిన అయిదు సం॥ల పథకమును సంస్థానప్రభుత్వము కార్యాచరణలో పెట్టవలెనని కోరిరి, వారుచెప్పినదంతయు దివానుగారు శ్రద్ధతో నువిని వారిపథకమును పరిశీలించి స్థలములలోనే ప్రస్తుతము ఆచరణమునకు తెచ్చుట యుక్తమని ఆమాత్యుడు ప్రతినిధులకు సూచించెను.

## సంస్థానములకు యూరపియాధికారులు

క్రొత్తఢిల్లీ మార్చి౮ —

నేడుప్రశ్నసమయమున విదేశ రాజకీయ శాఖోద్యోగులనుసంస్థానములలో పనిచేయుటకుఇండియాప్రభుత్వమువారు పంపుచుండుటను గూర్చి సత్యమూర్తిగారుకొన్నిప్రశ్నలడిగిరి.

సత్యమూర్తి గారు:—ఎంతమంది యూరపియ ఉద్యోగులను సంస్థానములలో పనిచేయుటకు పంపిరి?

మెట్కాఫ్ గారు:—౩ గురు యూరోపియనులు సంస్థానములపనులలో నున్నారు. ౬ గురు ఇండియాప్రభుత్వమువారి విదేశ రాజకీయ శాఖోద్యోగమునుండి విరమించినవారు.

సత్యమూర్తి:—సంస్థానములకు అశాఖోద్యోగులపంపుటలో భారతీయులకంటెన్న యూరోపియను అధికారులపై ఎక్కువ అభిమానము చూపబడుచున్నదా?

మెట్కాఫ్:— చూపబడుటలేదు.

సత్యమూర్తి:—కొచ్చిన్ మహారాజా గారిని, భారతీయునికిబదులు, యూరోపియనుద్యోగినే తమ సంస్థానములో నియమించవలెనని, విదేశ రాజకీయశాఖవారు నిర్బంధపెట్టుచున్నమాట వాస్తవమేనా?

మెట్కాఫ్:—అధ్యక్షునితో సంస్థానములకు ప్రభుత్వమునకు సంబంధించిన రహస్యసంబంధములనుగురించిన ఈ విషయమై ప్రశ్నింపబడ వీలులేదు.

అధ్యక్షులు మెట్కాఫ్ గారివాదనవంగీకరించి, ఆప్రశ్న సక్రమము గాదని త్రోసివేసిరి.

లాల్చంద్ నవల్రాయ్.—సంస్థానప్రభుత్వమువారు కోరినగదా విదేశరాజకీయశాఖవారు తమయుద్యోగులను కొరకాలము బదిలిచ్చుట

మెట్కాఫ్ గారు:—అవును సంస్థానప్రభుత్వమువారు ఉద్యోగులకు రమ్మనికోరవలెను వారినిపంపుటకు మాకు ఉండవలెను అవుద్యోగులు సంస్థానములకుపోయి పనిచేయుటకంగీకరించవలెను అప్పుడుగాని పంపబడరు

జేరాయ్ గారు. అట్టి సంస్థానోద్యోగములలో పనిచేయుచున్న యూరపియనుద్యోగులసంఖ్య గత ౫ సంవత్సరములలో ఎంతహెచ్చినది?

మెట్కాఫ్:—ఈప్రశ్నకు జవాబుచెప్పుటకవకాశములేదు

## మహమ్మదీయులకు గోవధ నిషేధము

లక్నో, మార్చి ౮:-

గడచినసం॥న బక్రీదుపండుగలప్పుడు సాంఘిక అల్లరులుజరిగియుండెను. ఆపండుగలుదగ్గరికివచ్చుచుండుటచేత హిందూ ముస్లిములకు పెనూయని భయపడుచు సెక్షను ౧౪౪ను జిల్లాధికారులు అయోధ్యలోను, పరిసర ప్రదేశములందును ప్రయోగించినట్లు ఫైజాబాదునుండివచ్చిన వార్తవలన తెలియుచున్నది. ఈ౧౪౪ సెక్షనుక్రిందచేయబడిన ఉత్తరువుప్రకారము గోవధ చేయరాదని మహమ్మదీయులు నిషేధింపబడుచున్నారు వారిందుకై తమఅసమ్మతిని ప్రకటించుటకు సమావేశములుచేయుచున్నారు. గడచిన సం॥ ఉంచబడిన ప్రత్యేకపోలీసుల యింకనుజిల్లాలో యున్నారు. అధికారరీత్యా వివరములింకను బయటికి రాలేదు.

## గోలకొండపత్రికా ప్రచురములు

| | |
|---|---|
| ఉచ్ఛల విషాదనాటకము | 0-12-0 |
| కృష్ణార్జున సంవాదము | 0-6-0 |
| సంఘోద్ధరణ | 0-6-0 |
| కర్నూలురాజ వంశావళి | 0-2-0 |
| కృష్ణాలహరి | 0-1-0 |
| సుధాలహరి | 0-2-0 |
| బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ) | 0-1-6 |
| రఘునాథ | 0-1-0 |
| చారుమీనారు | 0-1-0 |
| పంచముల చరిత్ర | 0-3-0 |
| హాలీకల్దారు జంత్రి | 0-2-0 |
| క్వాల్లు కుబూలియ్యతులు 100 కి | 2-0-0 |
| ప్రాంసరీనోట్లు | 2-0-0 |

నోటు:—హిందువులపండుగల ప్రతులు ఖర్చైపోయినవి.

REG. No. N. 45

Reg. No. M. 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy